సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502/ ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

---

**తేది: 31/10/2019**

**మడ్‌గాప్ నగర సహకార బ్యాంకు లిమిటెడ్, మార్గోవా, గోవా - బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 (సహకార సంఘాలకు వర్తించేది) సెక్షన్ 56 తో కలిపి సెక్షన్ 35A క్రింద నిర్దేశాలు - కాలపరిమితి పొడిగింపు మరియు ఉపసంహరణ పరిమితిలో సడలింపు**

బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 (సహకార సంఘాలకు వర్తించేది) సెక్షన్ 56 తో కలిపి సెక్షన్ 35A క్రింద ఇచ్చిన అధికారాలను వినియోగించుకొని ఏప్రిల్ 26, 2019 నాటి DCBS.CO.BSD-I/D-13/12.22.158/2018-19 ఆదేశం ద్వారా, మే 02, 2019 పనివేళలు ముగింపు నుండి నవంబర్ 02, 2019 వరకు **మడ్‌గాప్ నగర సహకార బ్యాంకు లిమిటెడ్, మార్గోవా, గోవా పై** భారతీయ రిజర్వు బ్యాంకు నిర్దేశాలు విధించింది. ప్రస్తుత నిర్దేశాల ప్రకారం, ఇతర షరతులతో పాటు, ప్రతి పొదుపు లేదా వాడుక ఖాతా లేదా మరే ఇతర డిపాజిట్ ఖాతాలోని మొత్తం మిగులులో ₹5,000/- మించని మొత్తాన్ని డిపాజిటర్ ఉపసంహరించుకునేందుకు అనుమతించబడుతుంది.

బ్యాంకు **యొక్క ఆర్థిక స్థితిని సమీక్షించిన తరువాత, ప్రజా ప్రయోజనం దృష్ట్యా పైన పేర్కొన్న నిర్దేశాలలో సవరణలు అవసమని భారతీయ రిజర్వు బ్యాంకు పరిగణించింది. తదనుసారంగా,** బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 (సహకార సంఘాలకు వర్తించేది) సెక్షన్ 56 తో కలిపి సెక్షన్ 35A(1)&(2) క్రింద ఇచ్చిన అధికారాలను వినియోగించుకొని **మడ్‌గాప్ నగర సహకార బ్యాంకు లిమిటెడ్, మార్గోవా, గోవా పై** ఏప్రిల్ 26, 2019 నాటి ఆదేశం

DCBS.CO.BSD-I/D-13/12.22.158/2018-19 ద్వారా **విధించిన నిర్దేశాలలోని పేరా 1(i)ను క్రింది విధంగా సవరించింది:**

i. "ప్రతి డిపాజిటుదారు పొదుపు ఖాతా లేదా వాడుక ఖాతా లేదా మొత్తం డిపాజిట్ ఖాతా (ఏ పేరుతో పిలిచినా) నుండి కేవలం ₹ 30,000/- (ముప్పై వేల రూపాయలు మాత్రమే) మించని మొత్తం తీసుకోవచ్చు. అయితే ఖాతాదారు రుణగ్రహీతగా లేదా షూరిటీగా మరియు డిపాజిట్ల పై రుణాలు తీసుకున్న సందర్భాలతో సహా, బ్యాంకు ఈ మొత్తాన్ని మొదట సంబంధిత రుణ ఖాతా/లకు సర్దుబాటు చేయవచ్చు".

డిపాజిటర్లకు చెల్లించాల్సిన మొత్తాన్ని బ్యాంక్ ఎస్క్రో ఖాతాలో మరియు / లేదా కేటాయించిన సెక్యూరిటీలలో విడిగా ఉంచాలి, ఇది సవరించిన ఆదేశాల ప్రకారం డిపాజిటర్లకు చెల్లించడానికి మాత్రమే బ్యాంక్ ఉపయోగించాలి.

ప్రజా ప్రయోజనాల దృష్ట్యా సంతృప్తి చెందినదై, ఏప్రిల్ 26, 2019 నాటి DCBS.CO.BSD-I/D-13/12.22.158/2018-19 ఆదేశం ద్వారా **మడఃగాప్ నగర సహకార బ్యాంకు లిమిటెడ్, మార్గోవా, గోవా పై** విధించిన నిర్దేశాల కార్యకలాపాల పరిధిని పెంచాలని భారతీయ రిజర్వు బ్యాంకు నిర్ణయించింది. తదనుసారంగా, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 (సహకార సంఘాలకు వర్తించేది) సెక్షన్ 56 తో కలిపి సెక్షన్ 35A క్రింద ఇచ్చిన అధికారాలను వినియోగించుకొని **మడఃగాప్ నగర సహకార బ్యాంకు లిమిటెడ్, మార్గోవా, గోవా పై** అమలులో వున్న ఏప్రిల్ 26, 2019 నాటి ఆదేశం DCBS.CO.BSD-I/D-13/12.22.158/2018-19, మరో ఆరు నెలల కాలానికి నవంబర్ 02, 2019 నుండి మే 02, 2020 వరకు సమీక్షకు లోబడి, అమలులో వుంటాయని భారతీయ రిజర్వు బ్యాంకు తెలియజేస్తుంది.

పై నిర్దేశాల ఇతర నియమ నిబంధనలలో ఎట్టి మార్పులు వుండవు.

**(యోగేష్ దయాళ్)**

చీఫ్ జనరల్ మేనేజర్

**పత్రికా ప్రకటన: 2019-2020/1063**